# INDIAN MEDICAL ASSOCIATION &
# BEZWADA MEDICAL ASSOCIATION
## VIJAYAWADA

*IMA PUBLIC EDUCATION HANDOUT SERIES NO. 2*

## HIV / AIDS

✺ **ఎయిడ్స్ వ్యాధి ఏ క్రిమి వల్ల వస్తుంది ?**

HIV - I
HIV - II

✺ **HIV క్రిమి వల్ల వచ్చే వ్యాధిని ఎయిడ్స్ వ్యాధి అని ఎందుకు అన్నారు ?**

**ఎయిడ్స్** (AIDS) **అంటే** - Acquired Immuno Deficiency Syndrome

✺ **HIV క్రిములు ఎందులో ఎక్కువ ఉంటాయి ?**

శరీర ద్రవాల్లో HIV క్రిములు ఉంటాయి

ముఖ్యంగా
- రక్తంలోనూ
- వీర్యంలోనూ
- యోని ద్రవాల్లోనూ

✺ **ఎయిడ్స్ వల్ల ఏమోతుంది ?**

శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

✺ **ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ?**

1. HIV క్రిములున్న వ్యక్తితో సెక్స్‌లో పాల్గొనడంవల్ల
2. HIV క్రిములున్న వ్యక్తి రక్తాన్ని మరొకరికి ఎక్కించడం వల్ల
3. HIV క్రిములున్న స్త్రీ గర్భం ధరించితే తల్లి నుండి నేరుగా గర్భస్థ శిశువుకు
4. HIV క్రిములున్న వ్యక్తికి ఇంజక్షన్ చేసి శుభ్రపరచకుండా అదే సూదితో మరొకరికి ఇంజక్షన్ చేయడం వల్ల

✺ **ఎయిడ్స్ ఉన్న వ్యక్తితో కరచాలనం చేసినా, అతని వస్తువులు వాడినా మరొకరికి ఈ వ్యాధి సంక్రమిస్తుందా ?**

**సంక్రమించదు.**

ఎయిడ్స్ సంక్రమించనిపరిస్థితులు

| | |
|---|---|
| - కరచాలనం | - కౌగిలించుకోవడం |
| - దుస్తులు | - ముద్దు పెట్టు కోవడం |
| - పక్క బట్టలు | - కంచం, గ్లాసు |
| - టాయ్ లెట్స్ | - టవల్స్, సోప్స్ |
| - నీటి కొలనులు | - ప్రయాణం |

- కలసి మెలిసి ఉండటం

✳ **దోమలు కుట్టడం ద్వారా ఎయిడ్స్ రాదా ? "రాదు"**

దోమలు మనిషి రక్తాన్ని పీలుస్తాయే గాని రక్తాన్ని ఇంజక్ట్ చేయవు.

✳ **HIV అంటే ఏమిటి ? ఎయిడ్స్ అంటే ఏమిటి ?**

ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు కలగకుండా కేవలం శరీరంలో HIV క్రిములు ఉండటాన్ని HIV infection అంటారు.

✳ **ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వెంటనే కనబడతాయా ?**

HIV క్రిములు శరీరంలోకి ప్రవేశించిన వెంటనే ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఏర్పడవు. HIV క్రిములు శరీరంలో ప్రవేశించిన 2 నుండి 10 సంవత్సరాలు తర్వాతే ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు బహిర్గతం అవుతాయి.

✳ **ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు ఎలా వుంటాయి ?**

1. త్వరితంగా బరువు కోల్పోవడం
2. శరీరంలో వివిధ చోట్ల లింఫ్ గ్లాండ్లు వాచడం
3. తరచు నీళ్ళ విరోచనాలు అవడం
4. విడవకుండా రోజుల తరబడి జ్వరం ఉండటం
5. ఆకలి తగ్గిపోవడం

✳ **ఎయిడ్స్ వ్యాధి దశలు**

1. HIV infection stage - వ్యాధి లక్షణాలు లేని దశ
2. ARC - ఎయిడ్స్ కారక వ్యాధుల దశ
3. Full Blown AIDS - పూర్తి ఎయిడ్స్ దశ

✳ **Window Period అంటే ఏమిటి ?**

శరీరంలో HIV క్రిములు ప్రవేశించిన దగ్గర నుంచి రక్తంలో వాటికి సంబంధించిన యాంటీబాడీస్ కనబడేంత వరకు ఉన్న కాలం. సాధారణంగా window period 3 నెలలు ఉంటుంది.

✳ **Window Period ప్రమాదకరమైనదా ?**

రక్తపరీక్షలో HIV లేదని వచ్చినా ఆ సమయంలో ఆ వ్యాధి మరొకరికి సంక్రమిస్తుంది.

✳ **Full Blown AIDS అంటే ఏమిటి**

1. అతి స్వల్పకాలంలో పదిశాతం బరువు కోల్పోవడం
2. నెల రోజులైనా విరోచనాలు తగ్గకపోవడం
3. నెల రోజులైనా జ్వరం తగ్గకపోవడం

పై లక్షణాలని ఎయిడ్స్ వ్యాధిలో మేజర్ సయిన్సు (ఎయిడ్స్ ముఖ్య అక్షణాలు) అంటారు

ఎయిడ్స్ వ్యాధిలో కనబడే చిన్న లక్షణాలు :

వీటినే మైనర్ సయిన్సు అంటారు.

1. నెలకి పైగా మించి దగ్గు ఉండటం
2. వదలకుండా దురదలు ఉండటం.
3. మాటిమాటికి హెర్పిస్ జోస్టర్ (అగ్గిసర్పి) రావడం.
4. చంకల్లోనూ, గజ్జల్లోనూ, మెడ దగ్గర లింఫ్ గ్రంధులు వాయడం.

ఫుల్ బ్లోన్ ఎయిడ్స్‌గా పేర్కొనడానికి మేజర్ సయిన్సులో రెండు లక్షణాలు, మైనరు సయిన్సులో ఒక లక్షణం కనీసం ఉండాలి. Full blown స్థితిగా ఎయిడ్స్ వ్యాధి పెరిగిన తర్వాత ఆ వ్యక్తి పరిస్థితి ఆరు నెలల నుంచి 2 సంవత్సరాలలోగా ప్రమాదకరంగా మారుతుంది.

## ✳ ఎయిడ్స్ వ్యాధి సీరియస్‌నెస్‌ని (వ్యాధి తీవ్రతని) గుర్తించడం ఎలా ?

- $CD_4$ cells count
- $CD_8$ cells count

## ✳ ఎయిడ్స్ వ్యాధికి ఎవరు ఎక్కువ గురవుతారు ?

1. పడుపు వృత్తిలో ఉన్న స్త్రీలు
2. అపరిచిత వ్యక్తులతో సెక్సు సంబందాలు పెట్టుకునే వారు.
3. సుఖవ్యాదులు వచ్చిన వాళ్ళు
4. లారీ డ్రైవర్లు, క్లీనర్లు, వాళ్ళ కుటుంబ సభ్యులు
5. హోమోసెక్సువాలిటి ఉన్నవారు.
6. మత్తుమందులని ఇంజక్షను రూపంలో నరానికి ఎక్కించుకునే వారు.
7. విశృంఖల లైంగిక సంబంధాలు కలిగిన వారు.
8. హీమో ఫీలియా వంటి వ్యాధులుండి పరీక్ష చేయని రక్తం ఎక్కించుకునే వారు.

## ✳ ఎయిడ్స్ ఉన్నవారు పెళ్లి చేసుకోవచ్చా ?

పెళ్ళి అభిలషణీయం కాదు.

## ✳ ఎయిడ్స్ ఉన్న స్త్రీలు గర్భం ధరించవచ్చా ?

ఎయిడ్స్ ఉన్న స్త్రీలు గర్భం ధరించకూడదు.

## ✳ ఎయిడ్స్‌తో పుట్టిన పిల్లలకి పోలియో చుక్కులు, టీకాలు వేయవచ్చా ?

అన్ని వ్యాధి నిరోధక టీకాలు, చుక్కల మందులు వేయాలి.

## ✳ ఎయిడ్స్ వ్యాధి రాకుండా జాగ్రత్త పడటమెలా ?

1. వివాహానికి పూర్వంగాని, ఆతర్వాత గాని పరాయి వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోకుండా ఉండాలి.
2. ఒకే ఒక జీవిత భాగస్వామితో లైంగిక సంబంధం కలిగి ఉండటం.
3. అనుకోని పరిస్థితుల్లో అపరిచిత వ్యక్తులతో సెక్సులో పాల్గొనేటట్లైతే తప్పకుండా కండోమ్ ఉపయోగించడం.
4. HIV పరీక్ష చేసిన పరిశుభ్రమైన రక్తాన్ని మాత్రమే ఎక్కించుకోవడం.
5. ఇంజక్షన్లకి డిస్పోజబుల్ సిరంజులు, సూదులు ఉపయోగించడం లేదా ప్రతీసారి 20 నిముషాల పాటు మరగబెట్టిన సిరంజి సూదిని మాత్రమే ఉపయోగించడం.

### ✺ ఎయిడ్స్ ఉన్నవారు పాటించవలసిన నియమాలు ఏమిటి ?

1. పెళ్లికి ముందే HIV infection ఉన్నవారు పెళ్లి చేసుకోకుండా ఉండాలి. లేదా లైంగిక సంబంధాలలో తప్పకుండా కండోమ్ ఉపయోగించాలి. తమ జీవిత భాగస్వామికి తనకి HIV infection ఉన్నట్లు నిజాయితీగా వెల్లడించాలి. వారు కూడా వీరితో సహకరించి వ్యాధి సంక్రమించకుండా జాగ్రత్తపడాలి.
2. HIV infection ఉన్నవారు మరొకరికి రక్తం ఇవ్వకూడదు.
3. తాము చేసుకున్న ఇంజక్షన్ సూదులని సిరంజిలని రెండవ వారు ఉపయోగించకుండా చితకగొట్టి దూరంగా పారవేయలి.

### ✺ ఎయిడ్స్ ఉన్నవారు తీసుకోవలసిన జాగ్రత్తలు

ఈ రోజుల్లో చాలా మంది ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు బయట పడకముందే రక్త పరీక్ష ద్వారా తమలో HIV infection ఉందని తెలుసుకుంటున్నారు. HIV infection ఉన్నంత మాత్రన త్వరలోనే చనిపోతామని భయపడనవసరం లేదు. వీరు తగిన శ్రద్ధ తీసుకున్నట్లైతే చాలా వరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

1. ఎటువంటి అనారోగ్యం కలిగినా వెంటనే పూర్తి చికిత్స పొందాలి
2. పోషకాహారం తీసుకోవాలి.
3. మద్యం అలవాటు పనికి రాదు.
4. ధూమపానం, పాన్‌పరాగ్, జర్దా, నశ్యం మొదలైన అలవాట్లు పనికిరావు.
5. శారీరకంగా ఎక్కువ అలసిపోకూడదు.
6. పరిమితంగా రోజూ కొంత వ్యాయామం చేయాలి.
7. పరిశుభ్రమైన పరిసరాలలో నివసించాలి.
8. మానసిక వత్తిడి, దిగులు పనికిరావు, ఎల్లప్పుడు మనస్సును ఉత్సాహంగా ఉంచుకోవాలి.
9. రోజుకి కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలి.

### ✺ ఎయిడ్స్ రోగుల విషయంలో సమాజం పాత్ర ఏమిటి ?

- HIV infection గాని, ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు గాని ఉన్న వ్యక్తిని చూసి భయపడి దూరంగా ఉండకూడదు.
- ఎయిడ్స్ రోగి విషయంలో సానుభూతి, సహకారం అందివ్వడం అవసరం
- ఇతర రోగుల ఎడల చూపించే ప్రేమని వీరి ఎడల కూడా చూపించాలి. వారి కుటుంబ సంక్షేమ విషయంలో చేయూతనివ్వాలి.
- ఎయిడ్స్ రోగి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియచేయాలి.

## HIV / AIDS ప్రారంభం - వ్యాప్తి

**1970** - ఆఫ్రికాలో ఎయిడ్స్ వంటి కేసులు గుర్తించటం జరిగింది.

**1981** - USA లో మొట్టమొదటి సారిగా ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులని గుర్తించారు.

**1983** - ఎయిడ్స్ రోగి నుండి ఎయిడ్స్ కారక క్రిమిని వేరు చేయడం జరిగింది.

**1986** - భారతదేశంలో మద్రాసు నగరంలో మొట్టమొదటి ఎయిడ్స్ కేసుని గుర్తించటం జరిగింది.

**1987** - ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి కేసుని గుర్తించటం జరిగింది.

## HIV / AIDS ప్రాబల్యం

| | |
|---|---|
| లైంగిక సంబంధం ద్వారా సంక్రమణ : | 85% |
| రక్తం మార్పిడి : | 5% |
| ఇంజక్షన్ సూదులు, సిరంజిలు బార్బరు షాపులు : | 10% |

## ఒక్కసారికే HIV / AIDS సంక్రమణ పరిస్థితి

| | | |
|---|---|---|
| HIV వ్యక్తితో లైంగిక సంపర్కం | : | 0.1 - 1 % |
| HIV ఉన్న రక్తం మార్పిడి | : | 90% |
| ఇంజక్షను సూదులు, సిరంజిలు | : | 5 - 10% |
| తల్లి నుండి బిడ్డకు | : | 30 - 40% |

## HIV ఉన్నవారు ఎయిడ్స్ రోగులుగా మారడం

5-10% HIV పాజిటివ్ వ్యక్తులు ఎయిడ్స్ రోగులుగా 5 సంవత్సరాల్లో మారతారు.
20 - 30% HIV పాజిటివ్ వ్యక్తులు ఎయిడ్స్ రోగులుగా 10 సంవత్సరాల్లో మారతారు.
తక్కిన వారిలో కొందరు 10 - 12 సం॥ల తర్వాత ఎయిడ్స్ రోగులుగా మారే అవకాశం ఉంది
పెద్దవాళ్లలో ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు బయటపడటానికి 5 - 10 సం॥లు పట్టితే
చిన్నపిల్లలో సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలు మాత్రమే పట్టుతుంది.
HIV దీర్ఘకాలంగా ఉన్న వ్యక్తి ఎయిడ్స్ రోగిగా మారే అవకాశం తక్కువ.

## ప్రపంచంలో HIV / AIDS కేసులు

UNO & WHO Fiqures

- ❐ ప్రస్తుతం ప్రపంచంలో HIV సోకినవాళ్ళు అయిదు కోట్లు ఉన్నారు.
- ❐ ప్రతి పది సెకన్లకి ఒక వ్యక్తికి HIV క్రిములు సోకుతున్నాయి.
- ❐ World wide infection rate of HIV - 1 in 100
- ❐ HIV సోకినవాళ్ళల్లో ఎక్కువ మంది 15 సం॥ల నుండి 24 సం॥ల మధ్యవారే
- ❐ HIV సోకినవాళ్ళల్లో మూడింట ఒకింతమంది పెళ్ళి కానివారే
- ❐ కొత్తగా HIV సోకిన వాళ్ళల్లో స్త్రీలు 43% ఉన్నారు.
- ❐ 15 లక్షల మంది పిల్లలకి పుట్టుకతోనే HIV infection ఉంది.
- ❐ ఆఫ్రికాలో ఎయిడ్స్ వల్ల మరణించిన వారి సంఖ్య అత్యధికంగా ఉంది. ఐదింట నాలుగు మరణాలు ఎయిడ్స్ వల్ల అవుతున్నాయి.
- ❐ 2000 సం॥ నాటికి ప్రపంచంలో ఏడాదికి ఒక కోటి మంది ఎయిడ్స్ వల్ల మరణిస్తారు.
- ❐ ఈ సంవత్సరం జనవరి 1 నుండి జూన్ నెలాఖరు వరకు ఎయిడ్స్ కారణంగా ప్రంచవ్యాప్తంగా 60 లక్షల మంది మరణించారు.
- ❐ 2000 సం॥ల నాటికి 10 లక్షల పిల్లలు అనాధలుగా మారతారు.
- ❐ ఎయిడ్స్ వల్ల ఆఫ్రికా ఖండంలో సగటు వయస్సు 62 సం7ల నుంచి 47 సం॥కి పడిపోయింది.

## భారతదేశంలో HIV/AIDS కేసులు

- ✳ భారతదేశంలో HIV సోకినవాళ్ళల 70 లక్షలు ఉన్నారు.
- ✳ 2000 సం॥లు నాటికి భారతదేశంలో ఒక కోటి మంది HIV సోకిన వాళ్ళుల ఉంటారు.
- ✳ 2000 సం॥ల నాటికి భారతదేశంలో 10 లక్షల మంది ఎయిడ్స్ రోగులు ఉంటారు.
- ✳ భారతదేశంలో 1997 - 98 లో 33 లక్షల 58 వేల మందికి HIV టెస్టులు జరపగా వారిలో 79 వేల మందికి HIV ఉన్నట్లు తేలింది. ఈ సర్వే ప్రకారం భారతదేశంలో ప్రతి వెయ్యి మందిలో 23 మందికి HIV ఉంది.
- ✳ 1998 - 99లో 34, 80,000 మందికి HIV పరీక్షలు జరపగా వారిలో 85,666 మందికి HIV+ve వచ్చింది. అంటే ప్రతి వెయ్యి మందిలో 24 మందికి HIV ఉంది.

- ✳ **1999 - 2000లో 36,50,000 మందికి** HIV **పరీక్షలు జరపగా వారిలో 97,300 మందికి** HIV+ve **వచ్చింది. ఈ ప్రకారంగా ప్రతి వెయ్యి మందిలో 26మందికి** HIV **ఉంది.**
- ✳ **ఆంధ్రప్రదేశ్‌లో** HIV **సోకిన వాళ్ళు 5 లక్షలు ఉంటారు.**

## హైరిస్క్ గ్రూపు వారిలో HIV/AIDS పరిస్థితి

- ❇ **సుఖవ్యాధులు గురైన వారిలో 20 నుండి 30 శాతం మందిలో** HIV infection **ఉంది.**
- ❇ HIV